# ప్రగతి పథంలో నిర్మల్

- రూ.10 వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి
- అన్నిరంగాల్లో ముందుకు
- మరో సారి ఆశీర్వదిస్తే నిర్మల్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుతా : బీఆర్ఎస్ అభ్యర్థి ఇంద్రకరణ్‌రెడ్డి



సెంట్రల్ లైటింగ్



నూతన కలెక్టరేట్ కార్యాలయం

నిర్మల్ అర్బన్, నవంబర్ 29 : తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో నిర్మల్ నియోజకవర్గం ప్రగతి పథంలో వేగంగా దూసుకెళ్తున్నది. మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ప్రత్యేక కృషితో నిర్మల్ ప్రగతిలో ముందున్నది. నిర్మల్ జిల్లా కేంద్రంగా మారినప్పటి నుంచి వేగంగా అభివృద్ధి చెందుతున్నది. దీంతో నిర్మల్ బీఆర్ఎస్ అభ్యర్థి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి భారీ మెజార్టీతో హ్యాట్రిక్ విజయం సాధించనున్నారు.

**పలు అభివృద్ధి పనులు..**

నిర్మల్‌లోని దివ్యనగర్ కాలనీలో రూ.166 కోట్ల నిధులతో మెడికల్ కళాశాల నిర్మాణం చేపట్టారు. తరగతులు ప్రారంభమయ్యాయి. నియోజకవర్గంలో 3,761 రెండు పడకల గదుల ఇళ్లు మంజూరు చేసింది. ఇప్పటి వరకు నిర్మల్‌లో 1460 పూర్తికాగా 600 ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. గ్రామీణ ప్రాంతంలో 465 ఇళ్లు పూర్తి కాగా, 144 ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. వీటి నిర్మాణానికి సుమారు రూ.106 కోట్లు వెచ్చించారు. 1092 ఇండ్లను అదనంగా నిర్మించనున్నారు. నిర్మల్‌లో సుమారు రూ.48.83 కోట్ల వ్యయంతో 250 పడకల జిల్లా ఆసుపత్రి భవన నిర్మాణ పనులు చేపట్టారు. రూ. 166 కోట్ల వ్యయంతో ఈ పనులు పనులు కొనసాగుతున్నాయి. రూ. 300 కోట్ల వ్యయంతో నిర్మల్ నియోజకవర్గంలో మొత్తం 213 ఆవాసాలకు తాగు నీటిని సరఫరా చేస్తున్నారు. జిల్లా కేంద్రంలో రూ. 5 కోట్లతో బీఆర్ అంబేద్కర్ భవన్‌ను నిర్మించారు. పట్టణ శివారు చించోలి (బీ), గ్రామ శివారులో రూ.5 కోట్ల అంచనా వ్యయంతో నూతన ఈద్గా నిర్మాణ పనులు ప్రారంభించారు. ఇంటిగ్రేటెడ్ కలెక్టరేట్ భవనాన్ని రూ.56 కోట్లవ్యయంతో నిర్మించచారు. 313 కిలో మీటర్ల మేర రహ దారుల నిర్మాణం చేపట్టారు. దీనికి రూ.194 కోట్లు వెచ్చించారు. సోన్ మండలం బొప్పారం గ్రామంలో రూ.1160 కోట్ల వ్యయంతో 400 కేవీ సబ్ స్టేషన్ ఏర్పాటు చేశారు. నిర్మల్ నియో జకవర్గంలో రూ.2215 కోట్ల వ్యయంతో 16 సబ్ స్టేషన్ల నిర్మాణం కోసం వెచ్చించిన మొత్తం వ్యయం రూ.1182.15 కోట్లు. 628 దేవాలయాల పునర్ని ర్మాణం చేపట్టారు. సీఎం సహాయ నిధి, లెటర్ ఆఫ్ క్రెడిట్ ద్వారా 4,044 మంది లబ్ధిదారులకు రూ.17.65 కోట్లు చెల్లించారు. ఖనిజా సంక్షేమ నిధి నుంచి విద్య, వైద్యం, స్కిల్ డెవలప్మెంట్ గ్రామీణ రోడ్ల కోసం 2.20 కోట్లు ఖర్చు చేశారు. మహిళా సంఘాల్లోని 73 సభ్యులు పుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు రూ.171.09 లక్షల సాయం అందించారు. బ్యాంక్ లింకేజ్ ద్వారా 2,218 స్వయం సహాయక సంఘాలకు రూ.133.95 కోట్లు, మెప్మా ద్వారా 5,539 సంఘాలకు రూ.42.87 కోట్లు, స్త్రీ నిధి ద్వారా 5,039 సంఘాలకు రూ.37.81 కోట్లు ఇచ్చారు. నిర్మల్ నియోజకవర్గంలో రూ.2.66 కోట్లతో మసీదుల అభివృద్ధి పనులు చేపట్టాం. అన్ని ప్రధాన రహదారుల్లో సుమారు రూ.5.18 కోట్ల నిధులతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేశారు.

**మరింత అభివృద్ధి చేస్తా..**



సీఎం కేసీఆర్ సారథ్యంలో వేగంగా నిర్మల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశా. కేవలం అభివృద్ధే ఎజెం డాగా ముందుకు వెళ్తున్నా. కండ్ల ముందు జరిగిన అభివృద్ధిని ప్రజలు గమనిస్తున్నారు. వేల కోట్ల నిధులతో నియో జక వర్గాన్ని అభివృద్ధి చేశాం. మరోసారి ప్రజలు ఆశీర్వదిస్తే రానున్న రోజుల్లో మరింత అభివృద్ధి పరుస్తా. ప్రజలందరూ బీఆర్ఎస్ వెంటే ఉన్నారు. ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చాం. ఐటీ హబ్ ఏర్పాటుకు కృషి చేస్తున్నాం. నిరుద్యోగులందరికీ ఇక్కడే ఉద్యోగాలు కల్పిస్తాం. ప్రజలు మళ్లీ నన్నే గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారు.

**- అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి**




నిర్మల్ మెడికల్ కళాశాల



డబుల్ బెడ్ రూం ఇండ్లు

# బీఆర్ఎస్ హయాంలోనే ఖానాపూర్‌కు మహర్దశ



ఖానాపూర్‌లోని సెంట్రల్ లైటింగ్



సమీకృత మార్కెట్ యార్డు



గోదాముల నిర్మాణం

కడెం, నవంబర్ 29 : ఖానాపూర్ నియోజకవర్గం గడిచిన పదేళ్ల కాలంలో అత్యంత అభివృద్ధి సాధించింది. మళ్లీ బీఆర్ఎస్ అధికారంలోకి వస్తే ఈ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది. అయితే పరిపాలన పరంగా అనేక సౌకర్యాలను ప్రభుత్వం కల్పించింది. ఆ దిశగా మరింత ముందుకు సాగాలని, భవిష్యత్‌లో మండలాలు, గ్రామాల అభివృద్ధికి కృషి చేయనుంది. అయితే ఈ రెండు పర్యాయాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం కోట్ల రూపాయలు వెచ్చించి అనేక అభివృద్ధి పనులు చేపట్టింది. ఇందులో భాగంగా

**ఖానాపూర్**

- మండలంలో రూ. 390 లక్షలతో సమీకృత మార్కెట్ నిర్మాణం చేపట్టారు. రూ3 కోట్లతో 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణం.
- నూతన మున్సిపాలిటీ ఏర్పాటు, మున్సిపాలిటీ పరిధిలో సెంట్రల్ లైటింగ్, డివైడర్స్ నూతన డబుల్ రోడ్డు నిర్మాణం
- 400కు పైగా డబుల్‌బెడ్రూం ఇండ్ల నిర్మాణం.
- 50 లక్షలతో డంప్ యార్డ్, ఉద్యానవనం ఏర్పాటు

**కడెం**

- మండలంలో రూ. 280 కోట్లతో మిషన్ భగీరథ ఏర్పాటు చేసి, ఐదు మండలాలకు నిత్యం తాగునీటి సరఫరా చేస్తున్నారు.
- కడెం మండలకేంద్రంలో 200 డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణం.
- రూ. 70 కోట్లతో బెల్లాల్ నుంచి బోర్నపల్లి వరకు గోదావరి మీదుగా వంతెన నిర్మాణం పూర్తి చేశారు.
- రూ. 2.74 కోట్లతో కడెంలో హరిత రిసార్ట్ నిర్మాణం చేపట్టారు. దీని ద్వారా పర్యాటకులకు మరింత సౌకర్యాలను మెరుగుపర్చారు.

**దస్తురాబాద్**

- మండలంలోని దేవునిగూడెంలో 80 హెక్టార్ల పరిధిలో లక్ష మొక్కల కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, ఏపుగా మొక్కలను పెంచారు.
- నూతన మండలం కావడంతో కడెం మండలంలోని పాండ్వాపూర్ నుంచి బుట్టాపూర్ వరకు డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు.
- దస్తురాబాద్ నుంచి గొడిసెర్యాల వరకు 6.25 కోట్లతో తారు రోడ్డు నిర్మాణం.
- రూ. 3.54 లక్షలతో కేజీబీవీకి నూతన భవన నిర్మాణం పూర్తి చేశారు.

**పెంబి**

- నూతన మండలమైన పెంబికి రూ. 3 కోట్లతో కేజీబీవీ భవన నిర్మాణం.
- రావిగూడ, పస్పుల గ్రామాల్లో చెక్‌డ్యాంల నిర్మాణం.
- పెంబి నుంచి చెట్‌పెల్లి వరకు నూ. 2 కోట్లతో తారురోడ్డు పనులు
- పెంబి నుంచి కొసగుట్ట వరకు రూ. కోటి 50లక్షలతో రోడ్డు నిర్మాణం.